CCE-III-RR/PR/NSR/NSPR(B)/222/9236

**B**

# ಆಗಸ್ಟ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ-3
# AUGUST 2024 EXAMINATION-3

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 38 ]
Total No. of Questions : 38 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**
**Code No. : 85-L**

**CCE RR/PR/ NSR/NSPR**
**Reduced Syllabus**

Question Paper Serial No.

## ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ
## Subject : SOCIAL SCIENCE

**(తెలుగు మాధ్యమ / Telugu Medium)**

**(ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಎಸ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**
**(Regular Repeater / Private Repeater / NSR / NSPR)**

దినాంక : 06. 08. 2024 ] [ Date : 06. 08. 2024
సమయ : బెళగ్గె 10-15 రింద మధ్యాహ్న 1-30 రవరెగె ] [ Time : 10-15 A.M. to 1-30 P.M.
గరిష్ఠ అంకగళు : 80 ] [ Max. Marks : 80

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

**Cut here/ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

1. ఈ ప్రశ్నపత్రిక 38 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో ద్వారా సీల్ చేయబడినది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి **మీ ప్రశ్నపత్రికయొక్క కుడివైపు పార్శ్వభాగాన్ని కత్తరించండి (బాణాన్ని అనుసరించి) ఎడమవైపు పార్శ్వభాగాన్ని కత్తరించరాదు.** ప్రశ్నపత్రికలో పుటలు అన్నీ ఉన్నాయా అని పరీక్షించుకోండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.
6. మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రిక వర్షన్ మరియు మీ ప్రవేశపత్రములో ముద్రించబడిన ప్రశ్నపత్రిక వర్షన్ ఇవి రెండూ ఒకటే అని నిర్ధారించుకొనండి.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**06. 08. 2024**

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**Tear here**

**I.** **ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకుని జవాబుతో పాటు దాని క్రమ అక్షరంతో పాటు సంపూర్ణ జవాబును రాయండి :** **8 × 1 = 8**

1. ఆధునిక భారతదేశ విద్యా వ్యవస్థకు పునాది

   (A) చార్లెస్‌వుడ్స్ శిఫారస్సులు

   (B) పీల్ సమితి నివేదిక

   (C) న్యాయ వ్యవస్థ సంస్కరణ

   (D) మెకాలె నివేదిక

2. చౌరిచౌర ఘటనానంతరం గాంధీజీ వాపసు తీసుకున్న ఉద్యమం

   (A) శాసనోల్లంఘనోద్యమం

   (B) ఖిలాఫత్ ఉద్యమం

   (C) క్విట్ ఇండియా ఉద్యమం

   (D) సహాయ నిరాకరణోద్యమం

3. అంతర్జాతీయ సంబంధాలవృద్ధికొరకు పంచశీల సూత్రాలను అలవరచుకున్న దేశాలు

(A) భారతదేశం–పాకిస్తాన్

(B) భారతదేశం–అమెరికా

(C) భారతదేశం–చైనా

(D) భారతదేశం–రష్యా

4. స్వయం సహాయ సంఘాల నిర్మాణపు ఉద్దేశం

(A) నగరాభివృద్ధి

(B) మహిళా సబలీకరణం

(C) పారిశ్రామికీకరణం

(D) విదేశీ వ్యాపారానికి ఉత్తేజనం

5. భారతీయదేశంలోనే చాలా ఎత్తైన వివిధోద్దేశ నదీలోయ పథకం

(A) భాక్రా–నంగల్ పథకం

(B) కోసి పథకం

(C) దామోదర నదీలోయ పథకం

(D) తుంగభద్రా పథకం

6. ల్యాటరైట్ మట్టి ఉత్పత్తి కావడానికి కారణమగు పరిస్థితులు

(A) నదుల సంచన కార్యం

(B) బసాల్ట్ శిలల శిథిలీకరణం

(C) అధిక ఉష్ణోగ్రత మరియు అధిక వర్షం

(D) సేంద్రీయ పదార్థాలు కుళ్ళిపోవడం

7. ప్రపంచ మానవ అభివృద్ధి నివేదికల ప్రకటన యొక్క బాధ్యత కలిగిన సంస్థ

(A) RBI

(B) UNESCO

(C) UNICEF

(D) UNDP

8. గిరీశ్ ఖరీదులో తనకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్ర కమిషనుకు ఫిర్యాదు చేశాడు అతనికి జరిగిన అన్యాయపు విలువ

(A) ఒక కోటి రూపాయుల కంటే ఎక్కువ

(B) ఇరవై లక్షల నుండి ఒక కోటి రూపాయలు

(C) పది లక్షల రూపాయల కంటే తక్కువ

(D) పది లక్షల నుండి ఇరవై లక్షల రూపాయలు

**II.** కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో జవాబులు రాయండి : **8 × 1 = 8**

9. మొదటి ఆంగ్లో-మరాఠా యుద్ధం చివరిలో సంతకం చేయబడిన ఒప్పందం ఏది ?

10. 1953 లో ఫజల్ ఆలిగారి అధ్యక్షతన కమిషన్ ఎందుకు నిర్మాణమయింది ?

11. నెల్సన్ మండెలాగారిని 'ఆఫ్రికా గాంధి' అని ఎందుకు పిలుస్తారు ?

12. మౌన లోయ ఉద్యమాన్ని ఎందుకు నడిపించారు ?

13. 'సామాజిక స్తర విన్యాసం' అనగానేమి ?

14. సాంద్ర వ్యవసాయం యొక్క ఉపయోగమేమి ?

15. పంచాయతిరాజ్ సంస్థలు ఏ సూత్రాల కనుగుణంగా కార్యం నిర్వహిస్తున్నాయి ?

16. బ్యాంకులో రోజుకు ఎన్ని సార్లైనా లావాదేవీలు జరుపదగు ఖాతాను పేర్కొనండి.

III. కింది ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యములో జవాబులు రాయండి : 8 × 2 = 16

17. తీవ్రవాదాన్ని అణుచివేయడానికి భారతదేశం చేపట్టిన చర్యలను పట్టీచేయండి.

*లేదా*

భారతదేశ విదేశాంగ నీతి యొక్క ఉద్దేశాలేవి ?

18. నిరుద్యోగ సమస్యను ఎలా పరిష్కరించవచ్చు ?

*లేదా*

అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలేవి ?

19. భారతదేశానికి నూతన జలమార్గాన్ని కనుగొనడం యూరోపియన్లకు అనివార్యమైంది. ఎందుకు ?

20. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత ఎదుర్కొన్న సమస్యలేవి ?

21. భారతదేశ శీతోష్ణస్థితి మీద ప్రభావం చూపెడి అంశాలేవి ?

22. మట్టికోత వ్యవసాయ ఉత్పాదనా మీద ప్రతికూల పరిణామం చూపుతుంది. ఎలా ?

23. మానవ అభివృద్ధి సూచికలను వివరించండి.

24. రాజ్యాంగంలోని 73వ సవరణ యొక్క ఉద్దేశాలేవి ?

**IV. కింది ప్రశ్నలకు ఆరు వాక్యములో జవాబులు రాయండి : 9 × 3 = 27**

25. బ్రహ్మసమాజం యొక్క బోధనలేవి ?

***లేదా***

అనిబెసెంట్‌గారు ప్రతిపాదించిన సంస్కరణాలేవి ?

26. సంపర్క మాధ్యమాల ప్రాముఖ్యత ఏమిటి ?

***లేదా***

పరిశ్రమల స్థానికీకరణం మీద ప్రభావం చూపే అంశాలను వివరించండి.

27. భారతదేశాన్ని సబలీకరణం చేయడానికి గ్రామీణాభివృద్ధి చాలా అవసరం. ఎందుకు ?

*లేదా*

భారతదేశంలో మానవ అభివృద్ధి సూచ్యాంకం తక్కువగా ఉంది. ఎందుకు ?

28. ప్రతియొక్కరి జీవనంలో బ్యాంకు లావాదేవీలు చాలా అవసరమయ్యాయి. ఎందుకు ? సమర్థించండి.

*లేదా*

1986 నాటి వినియోగదారుల సంరక్షణా చట్టం వినియోగదారుల హితరక్షణను ఎలా చేస్తుంది ?

29. హలగలి బేడలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాన్ని వివరించండి.

30. పోర్చుగీసువారి నుండి గోవాను ఎలా విముక్తిచేయబడినది ?

31. భారతదేశం రష్యాతో కలిగిన సంబంధాలను వివరించండి.

32. అంటరానితనం నిర్మూలించడానికి చేపట్టిన రాజ్యాంగబద్ధమైన మరియు చట్టబద్ధమైన చర్యలేవి ?

33. నిన్న రాత్రి బంగాళాఖాతంలో తీవ్రమైన వాయుపీడనం (గాలి ఒత్తిడి) తగ్గినందున, దాని పరిణామాలను ఎదుర్కోవడానికి తమిళనాడు ప్రభుత్వం చేపట్టవలసిన ముందు జాగ్రత్త చర్యలేవి ?

**V. కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యములో జవాబులు రాయండి : 4 × 4 = 16**

34. పోలీస్ వ్యవస్థలో ఆంగ్లేయుల కాలంలో అమల్లోకి తెచ్చిన సంస్కరణలను వివరించండి.

*లేదా*

భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య పోరాటం వైఫల్యం చెందడానికిగల కారణాలను వివరించండి.

35. బాలగంగాధర తిలక్‌గారు భారతీయులలో జాతీయ పోరాటాన్ని ప్రేరేపించడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించారు. సమర్థించండి.

36. ఇటీవలి రోజులలో మహిళల హోదా మెరుగుపడుతున్నది. సమర్థించండి.

37. అరణ్య సంరక్షణను ఎలా చేపట్టవచ్చు ?

**VI.** 38. **భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి :** **1 + 4 = 5**

a) అరావళి శ్రేణులు

b) హిరాకుడ్ పథకం

c) భారతదేశ ముఖద్వారం

d) కోలార్

***అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య 38 కు బదులుగా)***

వివిధోద్దేశ నదీలోయ పథకాల ముఖ్య ఉద్దేశాలు తెల్పండి. **5**

DO NOT WRITE ANYTHING HERE